మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 76
పేజీలు : 3

ఆదివారం 05.10.2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ



మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను

కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.

అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత, కొత్త వారికి అవకాశం కలదు. వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసెజ్ చేయండి.

GSTIN:36FDKPS1308P1ZX
టి-మీడియా సామాజికం ... ప్రజల పక్షం...
epaper,www.tmedia.net.in


# నక్సలైట్ల గుప్పిట నుండి విముక్తి



- ఒకప్పుడు ఓటింగ్‌కు దూరం
- నేడు ఓటేసేందుకు ఉత్సాహంగా

**టీ మీడియా,అక్టోబర్ 4, గయా:** బిహార్ గయా జిల్లాలోని బారాచట్టి నియోజకవర్గం దాదాపు రెండున్నర దశాబ్దాలు నక్సలైట్ల గుప్పిట్లో ఉంది. ప్రతీసారి అసెంబ్లీ ఎన్నికలకు ముందు బారాచట్టిలో పోలింగ్?ను బహిష్కరించాలని నక్సలైట్లు ఆదేశించేవారు. ఈ భయంతో ప్రజలు కూడా ఓటేయడానికి ముందుకొచ్చేవారు కాదు. అందుకు కారణం తమ ఆదేశాలను ధిక్కరించవారిని నక్సలైట్లు చంపేసేవారు. గత కొన్నేళ్లుగా భద్రతా దళాల ఆపరేషన్లు, నిఘాతో బారాచట్టిలో పరిస్థితులు మారాయి. ఇప్పుడు ప్రజలు ఓటేయడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ క్రమంలో నక్సలైట్ల నుంచి విముక్తి పొందిన తర్వాత బారాచట్టి ప్రజలు ఏమంటున్నారు? ఎన్నికల ప్రచారం ఎలా జరుగుతోంది? తదితర విషయాలు తెలుసుకుందాం.

### నక్సల్స్ ప్రభావిత ప్రాంతంగా బారాచట్టి

గయా జిల్లాలోని బారాచట్టి అసెంబ్లీ నియోజకవర్గం పొరుగు రాష్ట్రమైన ఝార?ండ్ సరిహద్దులో ఉంది. ఈ ప్రాంతంలో నక్సల్స్ ప్రాబల్యం ఎక్కువ. అందుకే ఎన్నికల పోలింగ్?ను బహిష్కరించమని ప్రజలను నక్సల్స్ ఆదేశించేవారు. లేదంటే తమకు ఇష్టమైన నాయకుడికే ఓటేయమని బెదిరించేవారు. రాజకీయ పార్టీల నాయకులను సైతం ప్రచారానికి రాకుండా అడ్డుకునేవారు. కానీ నేడు ఆ పరిస్థితి మారింది. అందుకు ముఖ్య కారణం భద్రతా బలగాలు. నక్సలైట్లను అడ్డుకోవడం భద్రతా బలగాలు సఫలీకృతం అవ్వడంతో బారాచట్టి ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి సిద్ధమవుతున్నారు. కాగా బారాచట్టి నియోజకవర్గ పరిధిలో పాట్లుకా, ఝుంజ్, బీబీ పెసర, శివగంజ్ సహా మరికొన్ని గ్రామాలు ఉన్నాయి.

### ఓటేసేందుకు ఉత్సాహంగా ..

త్వరలో జరగబోయే బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో తమ ఎమ్మెల్యేను ఎన్నుకునేందుకు బారాచట్టి ప్రాంతవాసులు ఉత్సాహంగా ఉన్నారు.



అలాగే తమ ప్రాంత సమస్యలను ఎన్నికల ప్రచారానికి వచ్చే నాయకులకు చెప్పుకునేందుకు సిద్ధమవుతున్నారు. తమ ప్రాంతంలో అభివృద్ధి ప్రధాన సమస్య అని ఝుంజ్ గ్రామానికి చెందిన రామావతార్ మాంఝీ తెలిపాడు. అయితే 1990-2015 ఎన్నికల వరకు, ఈ ప్రాంతంలోని మారుమూల ప్రాంతాల ప్రజలు ఓటేయడానికి కూడా భయపడేవారని గుర్తు చేసుకున్నాడు.

### 'నిర్భయంగా ఎన్నికల ప్రచారం'

ప్రస్తుతం జాతీయ స్థాయి నాయకులు ఎన్నికల ప్రచారం కోసం తమ ప్రాంతానికి వస్తున్నారని ఝుంజ్ గ్రామవాసి నంద్?లాల్ కుమార్ చెప్పాడు. ఇప్పుడు ఇక్కడి ఓటర్లు తమ ప్రాంత అభివృద్ధి కోసం ఓటేయడం గురించి మాట్లాడుతున్నారన్నాడు. రాజకీయ పార్టీ నాయకులు కూడా నిర్భయంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారని చెప్పాడు. "ఒకప్పుడు ఈ ప్రాంతం రక్తపాతంతో నిండిపోయింది. ఇప్పుడు అభివృద్ధి గురించి చర్చ జరుగుతోంది. జనజీవన స్రవంతిలోకి తిరిగి వచ్చిన చాలా మంది నక్సలైట్లు కూడా ఈ ప్రాంతంలో అభివృద్ధిని కోరుకుంటున్నారు. ఈ ప్రాంతంలో ఉపాధి అవకాశాలు లేకపోవడం ఒక పెద్ద సమస్య" అని లాల్ కుమార్ అభిప్రాయపడ్డాడు.

### కాంగ్రెస్, ఆర్జేడీ హవా

1957లో అసెంబ్లీ నియోజకవర్గంగా మారినప్పటి నుంచి బారాచట్టిలో ఇప్పటి వరకు 18 ఎన్నికలు జరిగాయి. కాంగ్రెస్, ఆర్జేడీ చెరో నాలుగుసార్లు గెలిచాయి. జనతాదళ్ ఒకసారి, జేడీయూ రెండుసార్లు, జనతా పార్టీ, ఇండియన్ పీపుల్స్ ఫ్రంట్, హిందూస్థానీ అవామీ మోర్చా ఒక్కొక్కసారి జయకేతనం ఎగురవేసింది. ప్రస్తుతం, హిందూస్థానీ అవామీ మోర్చా పార్టీకి చెందిన కేంద్ర మంత్రి జితన్ రామ్ మాంఝీ బంధువైన జ్యోతి మాంఝీ బారాచట్టి ఎమ్మెల్యేగా ఉన్నారు.

### 'ఆశించినంత అభివృద్ధి లేదు'

మరోవైపు తమ ప్రాంతం చాలా ఏళ్లు నక్సలైట్ల అధీనంలో ఉందని బారాచట్టిలోని శివగంజ్ గ్రామానికి చెందిన రాజ్?దేవ్ పాసవాన్ తెలిపాడు. దీని కారణంగా ఇక్కడ ఆశించనంతగా అభివృద్ధి జరగలేదన్నాడు. "నక్సలిజం కారణంగా ఇక్కడ అభివృద్ధి దెబ్బతింది. అనేక పార్టీల నాయకులు వచ్చి అవకాశం ఇస్తే ఈ ప్రాంతాన్ని విస్తృతంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇస్తున్నారు. కానీ అవి వాగ్దానాలుగానే మిగిలిపోతున్నాయి. పని జరగడం

### నక్సలిజాన్ని అడ్డుకున్న భద్రతా దళాలు

2010 అసెంబ్లీ ఎన్నికల సమయంలో, నక్సలైట్లు బారాచట్టి ప్రాంతంలోని అనేక పాఠశాలలను లక్ష్యంగా చేసుకున్నారు. ఎన్నికల బహిష్కరణకు పిలుపునిస్తూ పోస్టర్లు అంటించారు. పాఠశాలల్లో భద్రతా దళాలు మోహరించడం తమకు ఇష్టం లేదని పేర్కొన్నారు. ఝుంజ్?తో సహా అనేక గ్రామాల్లోని ఐదు పాఠశాలలపై బాంబు దాడులకు పాల్పడ్డారు. అలాగే మందుపాతరలను అమర్చారు. దీంతో భద్రతా దళాలు ఎన్నికల నిర్వహణకు ఇబ్బంది పడ్డాయి. ఆ తర్వాతి కాలంలో నక్సలైట్లను భద్రతా బలగాలు తిప్పికొట్టడంలో విజయం సాధించాయి. ప్రస్తుతం సజావుగా ఎన్నికలు నిర్వహిస్తున్నాయి. బారాచట్టి ప్రాంతంలో నక్సలైట్లు ఎన్నికలు బహిష్కరించాలని ఆదేశాలు జారీ చేయడం సర్వసాధారణమని స్థానిక జర్నలిస్ట్ అమిత్ కుమార్ తెలిపారు. కానీ నేడు అలాంటి పరిస్థితులు లేవన్నారు. అలాగే బారాచట్టి ప్రాంతంలోనే మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు హెలికాప్టర్?ను నక్సలైట్లు తగలబెట్టారని గుర్తు చేశారు. నక్సలైట్ల భయంతో ఒకప్పుడు ప్రజలు ఓటు వేయలేదని, కానీ ఇప్పుడు పరిస్థితులు మారాయన్నారు. బారాచట్టి ప్రాంతంలో పరిస్థితి ఇప్పుడూ మునుపటిలా లేదని గయాజీ సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఆనంద్ కుమార్ తెలిపారు. నక్సలైట్లు బలహీనపడ్డారని వెల్లడించారు. ప్రభుత్వ విధానాలు, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు పోలీసులు, పారామిలిటరీ దళాల చర్యలు ఈ ప్రాంతంలో నక్సలైట్ పాలనను ముగించాయని పేర్కొన్నారు.

---



## కొండాపూర్‌లో..
# హైడ్రా కూల్చివేతలు

### రూ.3,600 కోట్ల భూమి స్వాధీనం

**టీ మీడియా,అక్టోబర్ 4 , హైదరాబాద్ :** హైదరాబాద్‌లో హైడ్రా మరోసారి విశ్వరూపాన్ని చూపించింది. కొండాపూర్?లో అక్రమ కూల్చివేతలు చేపట్టింది. ఆర్టీఏ కార్యాలయం పక్కన భిక్షపతి నగర్?లో ఉన్న 36 ఎకరాల ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలను హైడ్రా సిబ్బంది తొలగించారు. పోలీసు యంత్రాంగంతో కలిసి హైడ్రా సిబ్బంది తెల్లవారుజాము నుంచి జేసీబీల సహాయంతో అక్రమ నిర్మాణాలను తొలగించారు. కూల్చివేతల వద్దకు ఎవరినీ పోలీసులు అనుమతించలేదు. రెండు కిలోమీటర్ల దూరంలోనే బారికేడ్లను ఏర్పాటు చేసి స్థానికులను నిలువరించారు. హైకోర్టు తీర్పు మేరకు హైడ్రా ఆక్రమణల తొలగింపు : ఈ భూమిని కొంతమంది కబ్జా చేశారు. గతంలో ఈ భూమి విషయంలో స్థానికులు రంగారెడ్డి కోర్టును ఆశ్రయించగా వారికి అనుకూలంగా తీర్పు వచ్చింది. ఆ తర్వాత దానిని సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు వెళ్లింది. విచారణ జరిపిన కోర్టు తాజాగా ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వచ్చింది. హైకోర్టు తీర్పు మేరకు హైడ్రా ఆక్రమణల తొలగింపును చేపట్టింది. తాత్కాలిక షెడ్లను ఏర్పాటు చేసి వ్యాపారం చేసుకుంటున్న వారిని అక్కడి నుంచి ఖాళీ చేయించింది. చుట్టూ కంచె వేసి ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ బోర్డులు ఏర్పాటు చేసింది. సర్వే నంబర్? 59లో 12 మంది స్థానికులు 36 ఎకరాలను కబ్జా చేశారని, వాటి విలువ సుమారు 3,600 కోట్ల వరకు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. మరోవైపు 60 ఏళ్లుగా ఈ భూములు తమ అధీనంలోనే ఉన్నాయని రైతులు చెబుతున్నారు.

## జీఎస్టీ వసూళ్లలో..
# ఏపీ కొత్త రికార్డు

### ఆరు నెలల్లోనే రూ.26,686 కోట్ల ఆదాయం

**టీ మీడియా,అక్టోబర్ 4,అమరావతి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆదాయార్జనలో సరికొత్త రికార్డులను నెలకొల్పుతూ వెళ్తోంది. 2017లో జీఎస్టీ అమలులోకి వచ్చినప్పటి నుంచి ఈ ఏడాది ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు ప్రతినెలా నికర జీఎస్టీ రాబడి రికార్డు స్థాయిలో నమోదు కావడం రాష్ట్ర ఆర్థిక స్థిరత్వానికి సంకేతంగా భావించవచ్చు. ప్రత్యేకంగా సెప్టెంబర్ నెలలో వసూళ్లు అత్యధికంగా నమోదవడం, పన్ను వ్యవస్థ పటిష్ఠతను మరోసారి నిరూపించింది.

2025 సెప్టెంబరు జీఎస్టీ వసూళ్లు: 2025 సెప్టెంబరులో నికర జీఎస్టీ రాబడి రూ.2,789 కోట్లు కాగా, స్థూల జీఎస్టీ వసూళ్లు రూ.3,653 కోట్లుగా నమోదయ్యాయి. ఈ స్థాయిలో వసూళ్లు ఇప్పటివరకు చాలా అరుదు. 2024 సెప్టెంబర్‌తో పోలిస్తే నికర జీఎస్టీ రాబడి 7.45% పెరుగుదల నమోదు చేసుకోగా, స్థూల రాబడి 4.19% పెరిగింది. 2023 సెప్టెంబరుతో పోలిస్తే వృద్ధి రేటు మరింత గణనీయంగా ఉంది. నికర రాబడిలో 12.67% వృద్ధి చోటు చేసుకుంది.

రాష్ట్ర జీఎస్టీ (ఎస్‌జీఎస్‌టీ) వసూళ్లు బలంగా: సెప్టెంబరులో రాష్ట్ర జీఎస్టీ (ఎస్‌జీఎస్‌టీ) రూపంలో రూ.1,185 కోట్లు లభించాయి. ఇది గతేడాది ఇదే నెలతో పోలిస్తే 8.28% ఎక్కువ. రాష్ట్రంలో పలు వస్తువుల వినియోగం పెరగడం, వాణిజ్య పన్నుల శాఖ సిబ్బంది కఠినంగా పన్ను సేకరణ చేపట్టడం ఈ పెరుగుదలకు ప్రధాన కారణమని ప్రధాన వాణిజ్య పన్నులశాఖ అధికారి ఎ. బాబు స్పష్టంచేశారు. ఐజీఎస్‌టీ సర్దుబాట్లలో రికార్డు: సెప్టెంబరులో ఐజీఎస్‌టీ సర్దుబాట్ల రూపంలో రాష్ట్రానికి రూ.1,605 కోట్లు వచ్చాయి. గతేడాది ఇదే నెలతో పోలిస్తే 6.84% అధికం, 2023తో పోలిస్తే 18.62% పెరుగుదల నమోదైంది. ఈ ఫలితాల వెనుక ప్రత్యేక పర్యవేక్షణ, సాంకేతిక వసూళ్ల విధానం ప్రధాన పాత్ర పోషించాయని అధికారులు విశ్లేషిస్తున్నారు.




పెట్రోలియం ఉత్పత్తులపై వ్యాట్-ఆదాయానికి ఆధారం: పెట్రోలు, డీజిల్ అమ్మకాల వలన వ్యాట్ రూపంలో రాష్ట్రానికి బలమైన ఆదాయం వస్తోంది. 2025 సెప్టెంబరులో పెట్రోలియం ఉత్పత్తులపై వ్యాట్ రూ.1,380 కోట్లుగా నమోదైంది. ఇది గతేడాది ఇదే నెలతో పోలిస్తే 3.10% అధికం. గడచిన మూడు నెలలుగా పెట్రోలు అమ్మకాలు పెరుగుతుండటమే దీని వెనుక ప్రధాన కారణం. రెవెన్యూలో పెట్రోలియం వ్యాట్ కీలక స్థానాన్ని నిలబెట్టుకుంది. వృత్తిపన్నులో గణనీయమైన వృద్ధి: సెప్టెంబరులో వృత్తిపన్ను రాబడి 43.75% పెరుగుదలను నమోదు చేసుకుంది. తొలి ఆరు నెలల్లో వృత్తిపన్ను వసూళ్లు మొత్తం 51.51% వృద్ధిని చూపాయి. ఇది రాష్ట్రంలో ఉద్యోగాలు, వాణిజ్య కార్యకలాపాలు విస్తరించాయని సూచిస్తుంది. ఇక 2025%-%26 ఆర్థిక సంవత్సరపు తొలి ఆరు నెలల్లో రాష్ట్రానికి అన్ని రంగాలనూ కలిపి రూ.26,686 కోట్ల ఆదాయం వచ్చింది. ఇందులో నికర జీఎస్టీ, పెట్రోలియం, మద్యంపై వ్యాట్, వృత్తిపన్ను, ఇతరత్రా వసూళ్లు ఉన్నాయి. గత ఏడాది ఇదే సమయానికి రాబడి రూ.25,373 కోట్లు ఉండగా, ఈసారి గణనీయమైన వృద్ధి సాధించింది. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక బలాన్ని చాటిన సెప్టెంబరు: ఆర్థిక నిపుణుల అంచనాల ప్రకారం, కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపులు ప్రకటించిన నేపథ్యంలో వసూళ్లు తగ్గుతాయని భావించినా, రాష్ట్ర వాణిజ్య పన్నుల విభాగం సమర్థత, పన్ను చెల్లింపుదారుల స్పందన వలన అన్ని అనుమానాలు తలకిందులయ్యాయి. ఈ విజయాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆదాయ పరంగా ఆత్మనిర్భర దిశగా అడుగులు వేస్తోందని చెప్పవచ్చు.

# సుపరిపాలన దిశగా ప్రభుత్వం

### -సీఎం చంద్రబాబు



**టీ మీడియా,అక్టోబర్ 4 ,విజయవాడ :** తమది పేదల ప్రభుత్వం అని, ప్రతి పేదవాడి జీవితంలో మార్పు తీసుకురావడం లక్ష్యంగా పని చేస్తున్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. 'సూపర్ సిక్స్' పథకాల ద్వారా దేశంలో ఎక్కడా లేని సంక్షేమం ఆంధ్రప్రదేశ్‌లో అందిస్తున్నామని పేర్కొన్నారు. విజయవాడ సింగ్‌నగర్‌లో జరిగిన 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకం ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొని పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రూ.436 కోట్లను 2.9 లక్షల ఆటో, ట్యాక్సీ, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్ల ఖాతాల్లో నేరుగా జమ చేశారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆటో డ్రైవర్లకు సాయం-పేద కుటుంబాలకు భరోసా: ఆటో డ్రైవర్లు ఎక్కువగా పేదవారేనని, వారికీ ఆర్థిక సాయం అందించడమే ఈ పథకం ఉద్దేశమని సీఎం తెలిపారు. "ఏడాదికి రూ.15,000 సాయం ఇవ్వడం వల్ల వారికి కొంత ఊరట లభిస్తుంది. ఇది పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే చర్య" అని అన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. "చెప్పిన పని చెప్పినట్లు చేసే ప్రభుత్వం కూటమిదే, ఎవరికి లంచాలు ఇవ్వకుండానే అర్హులందరి బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ అయ్యాయి" అని చంద్రబాబు తెలిపారు.

మిగతా 2లో..

# బీఆర్‌ఎస్‌పై అసదుద్దీన్ సంచలన వ్యాఖ్యలు

### జూబ్లీహిల్స్‌లో ఎంఐఎం మద్దతు కాంగ్రెస్‌కేనా?



**టీ మీడియా,అక్టోబర్ 4, హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక సమీపిస్తున్న వేళ.. ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్‌గా మారాయి. అప్పుడు ముద్దు అన్న పార్టీనే ఇప్పుడు వద్దు అంటూ కామెంట్ చేయడం సంచలనంగా మారింది. తెలంగాణ రాష్ట్రంలో పదేళ్లపాటు బీఆర్ఎస్ పాలన కొనసాగింది. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా మాగంటి పనిచేశారు. జూబ్లీహిల్స్‌ను మోడల్ నియోజకవవర్గంగా మార్చే అవకాశం వచ్చినా.. ఆ దిశగా పనిచేయలేదంటూ అసదుద్దీన్ ఒవైసీ విమర్శలు చేశారు. చురుకైన వ్యక్తిని జూబ్లీహిల్స్ ఓటర్లు ఎంచుకోవాలిపెళ్లి కొడుకులా వచ్చి పోయే వాళ్లని కాకుండా చురుకైన వ్యక్తిని జూబ్లీహిల్స్ ఓటర్లు ఎంచుకోవాలన్నారు. ఎమ్మెల్యే మనవాడైతేనే పనులు జరుగుతాయన్నారు. జూబ్లీహిల్స్‌లో బీజేపీ ఆటలు సాగనివ్వం అంటూ హాట్ కామెంట్స్ చేశారు. కాంగ్రెస్ గెలుపు కోసమే పతంగి పార్టీ పనిచేయబోతోందా? అటు బీఆర్ఎస్‌పై విమర్శలు చేశారు. ఇటు బీజేపీపై యుద్ధమే చేస్తున్నారు. అంటే.. మద్దతు కాంగ్రెస్‌కేనా? జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలుపు కోసమే పతంగి పార్టీ పనిచేయబోతోందా? ఇదే ఇప్పుడు పొలిటికల్ సర్కిల్‌లో పెద్ద చర్చ. జూబ్లీహిల్స్‌లో నిర్ణయాత్మక శక్తిగా ఉన్న ముస్లింలుజూబ్లీహిల్స్‌లో 3లక్షల 92వేల 669 ఉంటే.. అక్షరాలా 96వేల 546మంది.. ముస్లిం ఓటర్లు ఉన్నారు. 25శాతం ఉన్న ముస్లింలు జూబ్లీహిల్స్‌లో నిర్ణయాత్మక శక్తిగా ఉన్నారు. ఈ లెక్కన.. గెలుపోటములను ప్రభావితం చేసే శక్తి కు ఉంది. పోటీ చేస్తుందా.. లేక, అంతర్గతంగా కాంగ్రెస్‌కు మద్దతు తెలుపుతుందా.. అనేది చూడాలి మరి.

# లండన్‌లో జగిత్యాల యువకుడు మృతి



**టీ మీడియా,అక్టోబర్ 4 , జగిత్యాల :** లండన్‌లో గుండెపోటుతో జగిత్యాల యువకుడు మృతిచెందాడు. జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం దమ్మన్నపేటకు చెందిన ఏనుగు మహేందర్ రెడ్డి (26) ఉన్నత చదువుల కోసం రెండేళ్ల కిందట లండన్ వెళ్లాడు. అక్కడే పీజీ పూర్తి చేసిన మహేందర్ రెడ్డికి ఉద్యోగం కూడా వచ్చింది. వర్క్ వీసా కూడా రావడంతో తమ కొడుకు సెటిల్ అయిపోయాడని తల్లిదండ్రులు సంతోషపడ్డారు. కానీ ఇంతలోనే పెను విషాదం వారిని ముంచేసింది. అక్టోబర్ 3న గుండెపోటుతో మహేందర్ రెడ్డి మరణించాడు. ఈ విషయాన్ని అతని స్నేహితులు అక్టోబర్ 3వ తేదీ శుక్రవారం రాత్రి ఫోన్ చేసి మహేందర్ రెడ్డి తల్లిదండ్రులకు చెప్పారు. తమ కొడుకు ప్రయోజకుడు అయ్యాడని సంతోషించేలోపే ఇలా మరణవార్త వినాల్సి వస్తుందని అనుకోలేదని మహేందర్ రెడ్డి తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. కాగా మహేందర్ రెడ్డి తండ్రి రమేశ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మేడిపల్లి మండల అధ్యక్షునిగా ఉన్నారు. మహేందర్ మృతి పట్ల ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సంతాపం తెలిపారు.

# దగ్గు సిరప్‌ను బ్యాన్

### శిశు మరణాలతో

## అప్రమత్తమైన కేంద్రం



**టీ మీడియా,అక్టోబర్ 4, ఢిల్లీ బ్యూరో :** దగ్గు సిరప్? తాగి 11 మంది చిన్నారులు మృతి చెందిన వార్తలు వస్తున్న నేపథ్యంలో పలు రాష్ట్రాలు అప్రమత్తమయ్యాయి. ఈ క్రమంలో కోల్డ్రిఫ్ సిరప్?ను బ్యాన్? చేస్తున్నట్లు ఆయా రాష్ట్రాలు ప్రకటించాయి. ఈ నేపథ్యంలో తమిళనాడు ప్రభుత్వం కూడా తాజాగా ప్రకటన వెలువరించింది. సిరప్? అమ్మకాలను నిషేధించి మార్కెట్? నుంచి తొలగించాలని ఆదేశిస్తున్నట్లు ఓ ప్రకటనలో తెలిపింది.ఇటీవల పెద్దలకు వాడే దగ్గు సిరప్?లతో 11 మంది పిల్లలు ప్రాణాలు కోల్పోవడం చర్చనీయాంశమైంది. ఈ నేపథ్యంలో దగ్గు సిరప్? అమ్మకాలను తమిళనాడు అంతటా నిషేధించినట్లు ఆహార భద్రత, ఔషధ పరిపాలన శాఖ అధికారులు తెలిపారు. కాంచీపురం జిల్లాలోని సుంగువర్చత్రంలో ఉన్న ఆ ఔషధం కంపెనీ తయారీ కేంద్రంలో గత రెండు రోజులుగా తనిఖీలు నిర్వహించి నమూనాలు సేకరించామని ఆయన తెలిపారు. 'డైథిలిన్ గ్లైకాల్' అనే రసాయనం ఉందో లేదో పరీక్షించడానికి ఈ నమూనాలను ప్రయోగశాలలకు పంపుతామని ఆయన ఓ వార్తా సంస్థకు తెలిపారు.

**శిశు మరణాలతో అప్రమత్తమైన కేంద్రం**

అయితే శిశు మరణాలను దృష్టిలో ఉంచుకుని, కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ శుక్రవారం అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సలహాలు జారీ చేసింది. ఈ క్రమంలో 2 సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న పిల్లలకు దగ్గు, జలుబు మందులు సూచించడం, ఇవ్వడం కానీ చేయకూడదని రాష్ట్ర ప్రభుత్వాల్ని ఆదేశించింది. ఈ మేరకు కేంద్ర వైద్యఆరోగ్యశాఖ శుక్రవారం అన్ని రాష్ట్రాల వైద్యారోగ్య సేవల డైరెక్టర్లకు లేఖలు రాసింది. సాధారణంగా దగ్గు, జలుబు వాటంతటవే తగ్గిపోతాయని, అందువల్ల రెండేళ్లలోపు పిల్లలకు మందులు రాయడం, ఇవ్వడం కానీ చేయకూడదని తెలిపింది. ఐదేళ్లలోపు పిల్లలు ఇలాంటి మందులు వాడినట్లైతే ఎంత మోతాదులో వాడాలనే విషయంపై నిబంధనలు పాటించాలని లేఖలో పేర్కొంది.మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లో కలుషితమైన దగ్గు సిరప్‌లతో పిల్లల మరణాలు నమోదైన నేపథ్యంలో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ సలహాను జారీ చేసింది. ప్రయోగశాలల నుంచి నివేదికలు వచ్చే వరకు ప్లాంట్‌లో సిరప్ ఉత్పత్తిని నిలిపివేయాలని కంపెనీని ఆదేశించినట్లు డ్రగ్ డిపార్ట్‌మెంట్ తెలిపింది. ఈ ఘటనపై త్వరలోనే పూర్తి నివేదిక విడుదల అవుతుందని తెలిపారు. కాగా ఇప్పటికే ఈ ఘటనకు సంబంధించి దర్యాప్తు కొనసాగుతోందని, ఇప్పటివరకు తాము నిర్వహించిన పరీక్షల్లో పిల్లలకు ఇచ్చిన దగ్గు మందులో ఎటువంటి కలుషిత ఆనవాళ్లు లేవని ఔషధ నియంత్రణ సంస్థకు చెందిన అధికారిక వర్గాలు తెలిపాయి.కిడ్నీ సంబంధిత సమస్యలు ఉన్న పిల్లలు ఈ సిరప్ తీసుకోవడం వల్ల మరింత ప్రభావం పడుతున్నట్లు అధికారులు గుర్తించారు. అయితే ఈ సిరప్ సురక్షితమని నిరూపించడానికి దానిని తీసుకున్న భరత్‌పూర్ ప్రభుత్వ ఆసుపత్రిలోని ఒక వైద్యుడు కూడా అనారోగ్యానికి గురైనట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం అతడికి చికిత్స అందిస్తున్నామని తెలిపారు. ఈ మరణాలకు మరేదైనా కారణముందా అనే కోణంలోనూ దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు



# మూసీ నది పరివాహక ప్రజలకు అలర్ట్

- అప్రమత్తమైన అధికారులు

**టీ మీడియా,అక్టోబర్ 4, హైదరాబాద్ :** బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో తెలంగాణలో వర్షాలు కురుస్తున్నాయి.. హైదరాబాద్ సహా దాదాపు అన్ని జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి.. ఈ క్రమంలో వాతావరణ శాఖ అలర్ట్ జారీ చేసింది.. దాదాపు అన్ని జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని చెప్పింది.. మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. అయితే.. వాతావరణ శాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేయడంతో హైదరాబాద్ అధికారులు, జలమండలి అధికారులు అలర్ట్ అయ్యారు. ఉస్మాన్‌సాగర్ 4 గేట్లు, హిమాయత్‌సాగర్ 1 గేట్ ద్వారా ముందస్తుగా నీటిని విడుదల చేశారు. ఇటీవల హైదరాబాద్ మూసీ పరివాహక ప్రాంతాల్లో భారీగా వరదలు రావడంతో .. ముందస్తు జాగ్రత్తగా జంట జలాశయాలకు చేరుతున్న నీటిని జలమండలి బయటకు వదిలారు. ఈ నేపథ్యంలో జలమండలి ఎండీ అశోక్ రెడ్డి జంట జలాశయాలను అధికారులతో కలిసి సందర్శించారు.జంట జలాశయాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేయడంతో జలమండలి ఎండీ అశోక్ రెడ్డి.. రెవెన్యూ, సంబంధిత అధికారులను అప్రమత్తం చేశారు. ఎప్పటికప్పుడు వరద పరిస్థితిని అంచనా వేస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఉస్మాన్‌సాగర్(గండిపేట) రిజర్వాయర్‌కు ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు చేరుతుండటంతో గేట్లను ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు. 4 గేట్లను 2 ఫీట్ల మేర ఎత్తి 920 క్యూసెక్కులు నీటిని మూసిలోకి వదులుతున్నారు. ప్రస్తుతం ఉస్మాన్‌సాగర్‌కు 100 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతోంది.

హిమాయత్‌సాగర్ జలాశయానికి భారీగా వరదనీరు చేరుతోంది. ఇప్పటికే రిజర్వాయర్ పూర్తిస్థాయి సామర్థ్యానికి చేరువలో నీరు ఉండటంతో 1 గేట్ ను 3 ఫీట్ల మేర ఎత్తి 1017 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ప్రస్తుతం హిమాయత్‌సాగర్‌కు 400 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతోంది.ఆరెంజ్ అలర్ట్ %-% వాతావరణ సూచనలను దృష్టిలో ఉంచుకుని జాగ్రత్త చర్యగా, హిమాయత్ సాగర్ నుండి నీటి విడుదలను దశలవారీగా 2000 క్యూసెక్కులకు, ఉస్మాన్ సాగర్ నుండి 3000 క్యూసెక్కులకు పెంచబడుతుందని అధికారులు ప్రకటనలో తెలిపారు. రెండు రిజర్వాయర్ల నుండి కలిపి మొత్తం విడుదల మధ్యాహ్నం 3:00 గంటల నుండి 5000 క్యూసెక్కులను దిగువనకు వదిలినట్లు అధికారులు తెలిపారు.

# శిక్షణ ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి

### -జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**టీ మీడియా, అక్టోబర్ 4,వనపర్తి ప్రతినిధి :** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా ప్రిసైడింగ్ ఆఫీసర్లకు శిక్షణ ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో పీఓ, ఏపీఓలకు అక్టోబర్ 6న నిర్వహించనున్న ఒకరోజు శిక్షణ కార్యక్రమంపై ఎంపీడీఓలు, తహసీల్దార్లతో వెబ్ ఎక్స్ ద్వారా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. కలెక్టర్ వివరిస్తూ స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ నిర్వహణలో కీలక పాత్ర వహించే ప్రిసైడింగ్ ఆఫీసర్లకు శిక్షణ ఇచ్చేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. సరైన శిక్షణ గదులు, మైక్ సిస్టమ్, పవర్ పాయింట్ ద్వారా అవగానం కల్పించేందుకు ఏర్పాట్లు తదితర అన్ని రకాల ఏర్పాట్లు ముందుగానే చేసుకోవాలని సూచించారు. ఎంపీటీసీ జడ్పీటీసి ఎన్నికల నిర్వహణ కోసం పీఓలకు సోమవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలన్నారు. పీఓలకు ఈ ట్రైనింగ్ కార్యక్రమం చాలా కీలకమని, ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు నిబంధనలు అవగాహన చేసుకుని సన్నద్ధత కావాల్సి ఉంటుందన్నారు. శిక్షణ సందర్భంగా పోలింగ్ నిర్వహణకు సంబంధించిన అన్ని విషయాలు, పీఓల బాధ్యతలు తెలుసుకున్నప్పుడే పీఓలు సక్రమంగా పోలింగ్ కేంద్రంలో పోలింగ్ నిర్వహించగలరని, కాబట్టి శిక్షణను సీరియస్ గా, శ్రద్ధ గా నిర్వహించాలన్నారు. పీఓలకు శిక్షణ సమయంలో వారి విధులకు సంబంధించిన హ్యాండ్ బుక్ అందజేయాలనీ, నిబంధనలతో పాటు బ్యాలెట్ బాక్స్ నిర్వహణ హ్యాండ్స్ ఆన్ శిక్షణ ఇవ్వాలనీ సూచించారు. శిక్షణకు వచ్చే పీఓలకు పోస్టల్ బాలట్ ఫారం 14 కూడా అందజేయాలన్నారు. పోలింగ్ కేంద్రంలో ఏం జరిగిన పీఓలదే బాధ్యత అని, జాగ్రత్తగా వ్యవహరించాలని వారికి తెలియజేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డీపీఓ రఘునాథ్, డిప్యూటీ సీఈఓ రామ మహేశ్వర్, డిఈఓ అబ్దుల్ఘని, ఏఓ భాను, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర వణికింది

- శ్రీకాకుళంలో వంశధార, నాగవళి నదుల ఉద్ధృతి
- నీట మునిగిన, రోడ్లు, పంట పొలాలు



**టీ మీడియా,అక్టోబర్ 4, హైదరాబాద్ :** తీవ్ర వాయుగుండం ప్రభావంతో ఉత్తరాంధ్రలో వర్షం దంచికొట్టింది. శ్రీకాకుళం జిల్లాలో వంశధార, నాగావళి నదుల ఉద్ధృతితో లోతట్టు ప్రాంతాలు, పంట పొలాలు నీట మునిగాయి. వర్షాల ధాటికి ఇద్దరు వృద్ధులు మృతి చెందారు. మరోవైపు విజయనగరం జిల్లాలోనూ వర్షం, ఈదురుగాలులు బీభత్సం సృష్టించాయి. వర్షం నుంచి కోలుకున్న విశాఖలో చెట్ల తొలగింపు చర్యలు ముమ్మరంగా సాగాయి.గురువారం రాత్రి నుంచి శుక్రవారం మధ్యాహ్నం వరకు కురిసిన భారీ వర్షాలకు శ్రీకాకుళం జిల్లా చిగురుటాకులా వణికింది. మరోవైపు ఒడిశాలోనూ వానలు పడటంతో జిల్లాలోని నదులు ఉగ్రరూపం దాల్చాయి. హిరమండల గొట్టా బ్యారేజీకి వంశధార నది వరద నీరు పోటెత్తింది. నీటిని వచ్చినట్లు దిగువకు విడిచిపెట్టారు.

కొత్తూరు, హిరమండలం, ఎల్.ఎన్. పేట, సరుబుజ్జిలి, ఆమదాలవలస, జలుమూరు, నరసన్నపేట, పోలాకి, శ్రీకాకుళం, గార మండలాల్లోని 68 గ్రామాల్లో పంటలు ముంపునకు గురయ్యాయి. చాలా చోట్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. గార మండలం కళింగపట్నంలో భారీగా వరద నీరు చేరింది. స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్ గ్రామంలో పర్యటించి ప్రజలతో మాట్లాడారు.నాగావళి, వంశధార రెండు నదుల్లో విపరీతమైన వరద ప్రవాహం వల్ల కళింగపట్నంలో ఇళ్లలోకి నీరు వచ్చింది. ఎన్డీఆర్?ఎఫ్?, జిల్లా కలెక్టర్? ఆధ్వర్యంలో పర్యవేక్షణ చేసి, సహాయక చర్యలు చేపట్టాం.' – గొండు శంకర్, ఎమ్మెల్యేపార్వతీపురం మన్యం జిల్లా తోటపల్లి ప్రాజెక్టు, విజయనగరం జిల్లా మడ్డువలస జలాశయాల నుంచి వరద నీరు విడిచిపెట్టడంతో నాగావళిలో వరద ఉద్ధృతంగా ప్రవహించింది. బూర్జ మండలం నారాయణపురం ఆనకట్ట వద్ద నాగావళి నదిలో క్రమేపి వరద పెరిగి 40 వేల క్యూసెక్కులకు చేరింది. దీని ప్రభావంతో బూర్జ, ఆమదాలవలస, పొందూరు, శ్రీకాకుళం, ఎచ్చెర్ల మండలాల పరిధిలోని నదీ పరీవాహక ప్రాంతాల ప్రజలు నానా అవస్థలు పడ్డారు. అయితే శుక్రవారం సాయంత్రం నుంచి నదుల్లో వరద క్రమేపీ తగ్గడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

**శ్రీకాకుళం జలమయం :** శ్రీకాకుళం జిల్లాలో గురువారం కురిసిన వర్షాలకు తోడు ఈదురు గాలులు వీయడంతో 85 ఎకరాల్లో ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లింది. 27 గ్రామాల్లోని 74కు పైగా విద్యుత్ స్తంభాలు నెలకొరిగాయి. దీంతో విద్యుత్ శాఖ సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టారు. మందస మండలం సవర చిన్నటుబ్బూరు గ్రామంలో గోడ కూలి వృద్ధ దంపతులు మృతి చెందారు. పలాస మండలంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో స్థానిక ఎమ్మెల్యే గౌతు శిరీష పర్యటించారు. పంట పొలాలను పరిశీలించి ప్రభుత్వ అండగా ఉంటుందని రైతులకు హామీ ఇచ్చారు. కంబిరిగాం, బ్రహ్మణతర్లాక కాజ్‌వేల ప్రదేశాల్లో కొత్త వంతెనలు నిర్మిస్తామని తెలిపారు.విజయనగరంలో ఈదురుగాలులతో నష్టం: విజయనగరం జిల్లాలో వర్షం భారీగా కురిసింది. గజపతినగరం మండలం చిట్టాయవలసలో ఈదురుగాలులు బీభత్సం సృష్టించాయి. విద్యుత్ తీగలు తెగిపోయి విద్యుదాఘాతంతో నాలుగు గేదెలు, ఒక దూడ మృత్యువాత పడ్డాయి. జిల్లాలోని నాగవళి నదీ వరద ప్రభావిత ప్రాంతాల్లో కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి పర్యటించారు. నీటి ప్రవాహం, దిగువన ఉన్న గ్రామాల్లో పంటల మునకపై ఆరా తీశారు.వంశధార నది ఉద్ధృతితో పార్వతీపురం మన్యం జిల్లా భామిని మండలంలోని కొసలి, కీసర, ఘనసర, సింగిడి గ్రామాలు ముంపునకు గురయ్యాయి. ఇళ్లు, ఆలయాల్లోకి నీరు చేరింది. 1400 ఎకరాల్లోని పంటలు నీటమునిగాయి. విశాఖలో గురువారం వర్షాలు, ఈదురుగాలులకు నేలకొరిగిన చెట్లను జీవీఎంసీ సిబ్బంది తొలగించింది. 8 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి 17 జేసీబీలతో యుద్ధ ప్రాతిపదికన 145 చెట్లు తొలగించినట్లు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తెలిపారు.

### రవాణాశాఖలో...

# స్మార్ట్' దందా

- రూ.500 సమర్పిస్తేనే కార్డు చేతికి
- లేకుంటే వారాలు, నెలల తరబడి ఆలస్యం




**టి మీడియా, అక్టోబర్ 4,హైదరాబాద్ బ్యూరో:** ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి వచ్చినప్పటికీ రవాణా శాఖ కార్యాలయాల్లో 'స్మార్టు కార్డుల' పేరుతో దోపిడీ మాత్రం ఆగడం లేదు. మహా నగరంలో మూడు జిల్లాల పరిధిలోని 9 ఆర్టీఓ ఆఫీసులున్నాయి. ప్రతి జిల్లాకు ఒక డీటీసీ కూడా ఉంటారు. ఖైరతాబాద్‌లో జేటీఓ ఉంటారు. ఆర్టీఓ కార్యాలయంలో ఆర్‌టీఓ, ఎంవీఐలు(మోటార్ వెహికల్ ఇన్?స్పెక్టర్), ఏఎంవీఐలు, కానిస్టేబుళ్లు, హోంగార్డులు ఉంటారు. కొత్త వాహన రిజిస్ట్రేషన్లు, డ్రైవింగ్ లైసెన్సులు, రెన్యువల్స్ ప్రక్రియలు ఉంటాయి. వీటికి స్మార్టు కార్డులు పోస్టు ద్వారా ఇంటికి పంపాల్సి ఉంటుంది. వాస్తవానికి ఈ కాంట్రాక్టును ప్రైవేటుకు అప్పగించారు. ప్రింట్ అయిన కార్డులను ఆర్టీఏ ఆఫీసులకే పంపుతారు. అక్కడ సిబ్బంది వీటిని పోస్టు ద్వారా ఇళ్లకు పంపాల్సి ఉంటుంది. రుసుం ముందే చెల్లించాలి.


**అసలేం జరుగుతోంది**

పోస్టు ద్వారా పంపించాల్సిన స్మార్టు కార్డులను కార్యాలయంలోనే ఉంచుతున్నారు. దీనివల్ల కార్డుల జారీలో జాప్యం జరుగుతోంది. వాటి గురించి ఆరా తీసేందుకు వెళ్తే వారి నుంచి మరికొంత వసూలు చేస్తున్నారు. కారు ఆర్సీ కార్డుకు సంబంధించి రూ.500, డ్రైవింగ్ లైసెన్సు కార్డుకు రూ.300 చొప్పున వసూలు చేస్తున్నారు. ఒక్కో ఆర్టీఏ కార్యాలయంలో సుమారుగా కనీసం 200 వాహనాలు రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. ఏళ్ల తరబడి పాతుకుపోయిన సిబ్బందికి ఏజెంట్ల నుంచి సహకారమనేది అందుతోంది. కొన్ని పోస్టు ద్వారా అందినప్పటికీ వాటికి ముందే సొమ్ము వసూలు చేస్తుండటం విశేషం.నగరంలో రవాణా శాఖ కార్యాలయాలు : హైదరాబాద్? నగరంలోని పలుచోట్ల రవాణాశాఖ కార్యాలయాలు ఉన్నాయి. హైదరాబాద్ జిల్లాలో ఖైరతాబాద్, తిరుమలగిరి, మెహదీపట్నం, బండ్లగూడ, మలక్‌పేటల్లో ఉన్నాయి.మేడ్చల్ జిల్లాలో , పేట్‌బషీరాబాద్‌రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం, మణికొండ, కూకట్‌పల్లిఒక్కో స్మార్టు కార్డుపై అక్రమ వసూలు రూ.300–రూ.500గ్రేటర్‌లో రవాణా శాఖ కార్యాలయాలు 9.ప్రతి నెలా వాహన రిజిస్ట్రేషన్లు 4.80 లక్షలుప్రతి రోజూ ఇచ్చే వెహికల్? డ్రైవింగ్ లైసెన్సులు 1,200,ప్రతి నెలా సమకూరే అవినీతి సొమ్ము రూ.2.52 కోట్లు,

**ఇంట్లో నుంచే లైసెన్స్ రెన్యువల్ చేసుకోండిలా**

వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ నవీకరణ(రెన్యువల్) కోసం ఆర్టీఏ ఆఫీసులు, దళారులను సంప్రదించాల్సినటువంటి అవసరం లేదు. రవాణా శాఖ అధికారిక వెబ్‌సైట్ (టీజీఆర్‌టీఏ) ను సందర్శించి లైసెన్స్ ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. తర్వాత డ్రైవింగ్ లైసెన్స్ ఆప్షన్‌ను ఎంచుకోవాలి. మరో పేజీ తెరుచుకుంటుంది. అందులో 'రెన్యూవల్ ఆఫ్ డ్రైవింగ్ లైసెన్స్' అనే ఆప్షన్‌పై క్లిక్ చేయాలి.ఆ తరువాత 'క్లిక్ హియర్ టు బుక్ ది స్లాట్'ను ఎంచుకోవాలి. మరో విండోలో డ్రైవింగ్ లైసెన్స్ బాక్సులో 'రెన్యూవల్ ఆఫ్ లైసెన్స్'ను, తర్వాత 'కంటిన్యూ స్లాట్ బుకింగ్' ఆప్షన్‌పైన క్లిక్ చేయాలి. కింద వచ్చే బాక్సుల్లో డ్రైవింగ్ లైసెన్స్ నంబరు, ఎక్కడ ఇచ్చారు, పుట్టిన తేదీ, మొబైల్ నంబరు తదితర వివరాలు నమోదు చేయాలి. ఆ తర్వాత 'రిక్వెస్ట్ ఓటీపీ'పై క్లిక్ చేసి దానిని నమోదు చేయాలి. తర్వాత నిర్దేశిత ఫీజును ఆన్‌లైన్‌లో చెల్లించాలి.దీంతోస్లాట్‌బుకింగ్‌పూర్తవుతుంది.తర్వాత ఫిట్‌నెస్ ధ్రువీకరణపై డాక్టర్ సంతకం చేయించుకోవాలి. బుక్ చేసుకున్న స్లాట్‌ను అనుసరించి ఆర్టీఏ ఆఫీస్‌కు ఒరిజినల్ లైసెన్స్‌తో వెళ్తే అధికారులు క్రమబద్ధీకరిస్తారు. మరి ఆలస్యం ఎందుకు, ఇప్పుడే మీ డ్రైవింగ్ లైసెన్స్ డేట్ ఆఫ్ వాలిడిటీని ఒకసారి తనిఖీ చేసుకుని, ఆ ప్రక్రియను మీరే పూర్తి చేసుకోండి.

# సుపరిపాలన దిశగా ప్రభుత్వం



**రోడ్లను మరమ్మతులు చేశాం**

గత ప్రభుత్వ పాలనలో రహదారులు గుంతలతో నిండిపోయాయని, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని చంద్రబాబు మండిపడ్డారు. గత ప్రభుత్వం రోడ్లను పట్టించుకోలేదని, కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.2,000 కోట్లు ఖర్చుపెట్టి రహదారులను బాగు చేశామని చంద్రబాబు వివరించారు.

**కొత్త యాప్ తీసుకువస్తాం**

ఆటో డ్రైవర్లకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని, భవిష్యత్తులో ర్యాపిడో, ఉబర్ తరహాలో కొత్త యాప్ తీసుకువచ్చి డ్రైవర్లకు మెరుగైన వ్యాపారావకాశాలు కల్పిస్తామని భరోసానిచ్చారు. ఆటో డ్రైవర్ల కుటుంబాల్లో ఉన్న అమ్మాయిలకు రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అందుతోందని చెప్పారు. "స్త్రీ శక్తి పథకం బంపర్ హిట్ అయింది. రాష్ట్రంలో మహిళలు ప్రతి రంగంలో రాణిస్తున్నారు" అని అన్నారు.

**వాట్సాప్ గవర్నెన్స్ అందరికీ ఉపయోగం**

ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "దేశంలోనే తొలిసారిగా వాట్సాప్ గవర్నెన్స్ వ్యవస్థను తీసుకొచ్చాం. దీని ద్వారా 750 ప్రభుత్వ సేవలు నేరుగా ప్రజలకు అందుతున్నాయి. సాంకేతికతను పేదల కోసం ఉపయోగించడం మా ప్రభుత్వ లక్ష్యం" అన్నారు. యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ పథకం కింద ప్రతి పేద కుటుంబానికి రూ.25 లక్షల వరకు ఆరోగ్య బీమా రక్షణ అందించే ప్రణాళికను అమలు చేస్తున్నామని తెలిపారు.

సుపరిపాలన దిశగా ముందుకు: "సంపద సృష్టించి పేదలకు పంచడం, అదే మా సిద్ధాంతం. సుపరిపాలన దిశగా కూటమి ప్రభుత్వం వేగంగా ముందుకు సాగుతోంది" అని ఆయన స్పష్టం చేశారు. "గత ఐదేళ్లు విధ్వంస కాలం. దుర్మార్గులు అధికారంలో ఉంటే అభివృద్ధి శూన్యం. ప్రజలు అలాంటి శక్తులు తిరిగి రాకుండా కాపాడుకోవాలి" అన్నారు.

**సూపర్ జీఎస్టీతో ఆర్థిక భారాలు తగ్గాయి**

ప్రధాని మోదీ తీసుకొచ్చిన సూపర్ జీఎస్టీ సంస్కరణలతో ప్రజలపై ఆర్థిక భారాలు తగ్గాయి. ధరలు నియంత్రణలోకి వచ్చాయి" అని చంద్రబాబు అన్నారు. అలాగే, గుజరాత్‌లో ఉన్న సుస్థిర పాలన మోడల్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రానికి మళ్లీ దుష్ట శక్తులు రాకుండా దసరా, దీపావళి పండుగలను స్ఫూర్తిగా తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు.

## పాలకుర్తిలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్.

. గులాబీ గూటికి హస్తం నేతలు



**టీ మీడియా,అక్టోబర్ 4 , హైదరాబాద్ :** ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి వరుసగా షాక్‌లు తగులుతున్నాయి. రేవంత్ పరిపాలన నచ్చక సొంత పార్టీ నేతలు విసిగిపోతున్నారు. ఈ క్రమంలో పలవురు కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు. తాజాగా పాలకుర్తి కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తార హస్తం పార్టీకి రాజీనామా చేశారు. అనంతరం ఆమె గులాబీ కండువా కప్పుకున్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో తార బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆమెకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఓయూ నేత పృథ్వీ రెడ్డి కూడా బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. వీరితో పాటు దేవరుప్పుల మండలం నీర్మాల గ్రామం నుండి 120 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఝాన్సీ రెడ్డి తీరు వల్లే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశామని నేతలు పేర్కొన్నారు.

## పెబ్బేరులో మాజీ మంత్రి జన్మదిన వేడుకలు



**టీ మీడియా ,అక్టోబర్ 3,పెబ్బేరు:** వనపర్తి జిల్లా అభివృద్ధి ప్రదాత మాజీ మంత్రి శ్రీ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు వి దిలీప్ కుమార్ రెడ్డి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వనం రాములు యాదవ్ ఆధ్వర్యంలో పెబ్బేర్ సుభాష్ చౌరస్తాలో ఫ్రూట్స్ కటింగ్ చేసిన బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు వి దిలీప్ కుమార్ రెడ్డి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వనం రాములు యాదవ్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మేకల కర్రె స్వామి మాజీ కౌన్సిలర్లు చిన్న ఎల్లారెడ్డి గోపి బాబు మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విశ్వరూపం సత్య రెడ్డి వడ్డే ఈశ్వర్ ఎండి మజీద్ సొప్పరి బీచ్ పల్లి సాయి రెడ్డి రాజశేఖర్ ఎల్లయ్య ఎద్దుల సాయి సహదేవుడు శాంతన్న వీరబోజాచారి వసంత్ బసవరాజు ఎం రాములు రాము గోవిందు నాయుడు వీరస్వామి నాయుడు వడ్డే రమేష్ వేణు అరుణ్ కుమార్ బాలకృష్ణ కార్తీక్ రవి ఎల్ల స్వామి బాలకృష్ణ రమేష్ వేణు అశోక్ అఖిలాచారి శివ నాగేష్ తదితరులు పాల్గొన్నారు

## ఉత్తరాంధ్రలో పిడుగులతో వర్షాలు

- 3 జిల్లాలకు రెడ్ అలెర్ట్

**టీ మీడియా,అక్టోబర్ 4, అమరావతి :** దక్షిణ అంతర కర్ణాటక నుంచి కొమోరిన్ ప్రాంతం వరకు తమిళనాడు అంతర్భాగంగా సగటు సముద్ర మట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతోంది. తమిళనాడు తీరం వెంట నైరుతి బంగాళాఖాతంలో సగటు సముద్ర మట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం విస్తరించింది. దీంతో రాష్ట్రంలో దిగువ ట్రోపో ఆవరణములో వాయవ్య నైరుతి గాలులు వీస్తున్నాయి. వీటి ఫలితంగా రాష్ట్రంలో రాగల 3 రోజులవరకువాతావరణపరిస్థితులనుఅమరావతి వాతావరణకేంద్రం అధికారులు వెల్లడించారు. ఉత్తరాంధ్రలోని పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముందని అధికారులు తెలిపారు. విజయనగరం, విశాఖ, అనకాపల్లి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో పిడుగులతో పాటు భారీ వర్షాలు పడే అవకాశముందని రెడ్ అలర్ట్ జారీ చేశారు. అదే విధంగా అల్లూరి జిల్లాలోని కొన్ని ప్రాంతాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేశారు. గంటకు 50 నుంచి 60 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశముందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అలానే ఉత్తర కోస్తా, యానాంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్నిచోట్ల కురిసే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. భారీ వర్షాలు ఒకటి లేదా రెండుచోట్ల కురిసే అవకాశముందని వెల్లడించారు. దక్షిణ కోస్తాలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండుచోట్ల కురిసే అవకాశముందని అన్నారు. ఉరుములతో పాటు బలమైన గాలులు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశం ఉందని హెచ్చరించారు. రాయలసీమలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్నిచోట్ల కురిసే అవకాశముందని, భారీవర్షాలు ఒకటి లేదా రెండుచోట్ల కురిసే అవకాశముందని అధికారులు తెలిపారు.జలదిగ్బంధంలోనే లోతట్టు ప్రాంతాలు: గత 2 రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఉత్తరాంధ్రలో పలు జిల్లాల్లోని లోతట్టు ప్రాంతాలు ఇంకా జలదిగ్బంధంలోనే ఉన్నాయి. నాగావళి ఉద్ధృతికి పార్వతీపురం మన్యం జిల్లా జియ్యమ్మవలస మండలం బాసింగి నిర్వాసిత గ్రామం ముంపునకు గురైంది. ఇళ్లలోకి వరద చేరి ప్రజలు అవస్థలు పడుతున్నారు. తోటపల్లి జలాశయం నిర్మాణంలో భాగంగా ఈ గ్రామాన్ని 2004లో నిర్వాసిత గ్రామంగా గుర్తించినా పరిహారం అందనందున చాలా మంది గ్రామాన్ని విడిచి వెళ్లలేదు. దీంతో నాగావళికి వరద వచ్చినప్పుడల్లా ముంపునకు గురై ఇబ్బందులు పడుతున్నట్టు గ్రామస్థులు వాపోతున్నారు.శ్రీకాకుళం జిల్లా వజ్రపు కొత్తూరు మండలంలో భారీ వర్షాలకు శివరాంపురం జల దిగ్బంధమైంది. రోడ్డుపైకి వరద చేరినందున గ్రామస్థులు తాడు సాయంతో రాకపోకలు సాగిస్తున్నారు. ఆమదాలవలస, బూర్జ మండలాల్లో నాగవల్లి వరద ఉద్ధృతికి పంట పొలాలు ముంపునకు గురయ్యాయి. రహదారులపైకి నీరు చేరి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఆమదాలవలస మండలం నుంచి వివిధ పనుల కోసం శ్రీకాకుళం వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సరుబుజ్జిలి మండలంలో వంశధార వరదకు నదీ పరివాహ ప్రాంతాలు పంట పొలాలు నీట మునిగాయి. అనకాపల్లి జిల్లా మాడుగుల నియోజకవర్గంలోని నదులు, గెడ్డలు పొంగిపొర్లుతున్నాయి. ఎగువన కురుస్తున్న వర్షాలకు గెడ్డలు, బొడ్డేరు, తాచేరు, ఉరకగెడ్డలు ఉగ్రరూపం దాల్చాయి. కోనాం, రైవాడ, పెద్దేరు జలాశయాల్లోకి భారీగా నీరు చేరింది.





## మంత్రి శ్రీధర్ బాబు నికలిసిన కాంగ్రెస్ నేతలు

**టీ మీడియా, అక్టోబర్ 4, మేడ్చల్:**దసరా పర్వదిన సందర్భంగా శనివారం రోజు ఐ టీ శాఖ మంత్రి దుద్దిల్లా శ్రీధర్ బాబు ని తన నివాసంలో కలిసిన మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హన్మంత్ రావు రాష్ట్ర యువనాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆనంద్, సొసైటీ చైర్మన్ నరేందర్ రాజు, కుమార్ యాదవ్
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దసరా నవరాత్రి వేడుకలను పురస్కరించుకుని దుర్గాదేవి అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలపై ఉంటుందని, చేపట్టే ప్రతి పనిలో విజయం సాధించాలని ఆకాంక్షించారు.



## దుర్గామాత ఆశీస్సులు అందరిపై ఉండాలి.

-చిమ్ముల గోవర్ధన్ రెడ్డి

**టీ మీడియా, అక్టోబర్ 4,మేడ్చల్:**సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని దోమడుగులో దుర్గామాత ఊరేగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులు అందరి మీద ఉండాలని. సమాజంలో శాంతి, ఐకమత్యం నెలకొని, అందరి ఇళ్లలో సుఖశాంతులు వెల్లివిరియాలి అన్నారు.కార్యక్రమంలో నాయకులు మంగయ్య, స్వేచ్ఛా రెడ్డి,సూర్యనారాయణ, జయపాల్ రెడ్డి, వినోద్ గౌడ్, రాంప్రసాద్,భక్తులు, గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## చేపల వేటకు వెళ్లి వ్యక్తి గల్లంతు

**టీ మీడియా ,అక్టోబర్ 4, మదనాపురం:** మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం మదనపురం మండలం లోని సరళ సాగర్ ప్రాజెక్టు వద్ద కొత్తకోట మున్సిపాలిటీ కి చెందిన పి. శేఖర్ చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు ప్రవాహంలో గల్లంతయ్యాడన్న సమాచారం తెలుసుకుని, ఘటన స్థలానికి చేరుకుని గాలింపు చర్యలను పర్యవేక్షించి, %ాణ=ఖీ% సిబ్బందితో మాట్లాడి గాలింపు చర్యలను ముమ్మరం చేయాలని ఆదేశించి, బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ %డ% క్రీడాల శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి ని కోరిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన మంత్రి బాధిత కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని తెలియజేశారు.




## టీజీఎస్ఆర్టీసీ బిగ్‌షాక్..

-పెరగనున్న బస్సు ఛార్జీలు

**టీ మీడియా,అక్టోబర్ 4,హైదరాబాద్ :**లో బస్సు ఛార్జీల పెంపుపై టీజీఎస్ ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్, సికింద్రాబాద్ పరిధిలో నడిచే అన్ని బస్సులకు ఛార్జీలు పెంచాలని నిర్ణయించింది. ఎలక్ట్రిక్ బస్సుల మౌలిక సదుపాయాల వ్యయం సమకూర్చడం కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఆర్టీసీ పేర్కొంది. ఆర్టీసీ తాజా ప్రకటన ప్రకారం.. హైదరాబాద్, సికింద్రాబాద్ పరిధిలో నడిచే అన్ని రకాల బస్సుల్లో మొదటి మూడు స్టేజీల వరకు రూ.5 పెంచనున్నారు. నాలుగో స్టేజీ నుంచి రూ.10 అదనపు ఛార్జీ వసూలు చేయనున్నారు.మెట్రో డీలక్స్, ఈ మెట్రో ఏసీ సర్వీసులో మొదటి స్టేజికి రూ.5 పెంచనుండగా.. రెండో స్టేజి నుంచి రూ. 10 అదనపు చార్జీలు వసూలు చేయనున్నారు. తాజాగా ఆర్టీసీ పెంచిన ఈ ధరలు సోమవారం( అనగా 6వ) తేదీ నుంచి నుంచి అమల్లోకి రానున్నాయి.




# బీసీ రిజర్వేషన్లు...
# సుప్రీంకోర్టుకు చేరిన పంచాయితీ..

- జీవో 9 చట్టబద్ధతను ప్రశ్నిస్తున్న కోర్టు
- సందిగ్ధంలో పోటీదారులు





**టి మీడియా, అక్టోబర్ 4,హైదరాబాద్ బ్యూరో:**

తెలంగాణలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరింది. బీసీ రిజర్వేషన్లపై తాజాగా సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలైంది. 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేస్తున్నారని, ఇది సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధం అంటూ వంగా గోపాల్ రెడ్డి శనివారం పిటిషన్ దాఖలు చేశారు.ఈ పిటిషన్ ను సుప్రీంకోర్టు ఎల్లుండి విచారించనుంది. మరో వైపు బీసీ రిజర్వేషన్లపై మాధవరెడ్డి దాఖలు చేసిన పిటిషన్ పై తెలంగాణ హైకోర్టు ఈ నెల 8వ తేదీన తిరిగి విచారణ జరపనుంది.ఎన్నికల కోసం షెడ్యూల్ రిలీజ్ అయిన నేపథ్యంలో ఓ వైపు హైకోర్టులో మరో వైపు సుప్రీంకోర్టుకు ఈ అంశం చేరడం రాష్ట్ర రాజకీయాల్లో సంచలనంగా మారింది. దీంతో బీసీ రిజర్వేషన్లను 42శాతానికి పెంచుతూ ఇచ్చిన జీవో నంబర్ 9 విషయంలో హైకోర్టు, సుప్రింకోర్టులు ఏం చెప్పబోతున్నాయి..? జీవో అమలుకు గ్రీన్ సిగ్నల్ ఇస్తాయా లేక బ్రేకులు వేస్తాయా అనేది ఉత్కంఠగా మారింది. ఇప్పటికే హైకోర్టులో కేసు విచారణపై రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆశావహులు ఉత్కంఠతో ఉండగా తాజాగా@run సుప్రీంకోర్టులో పిటిషన్‌తో పరిస్థితి మరింత ఉత్కంఠగా మారింది.

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన షెడ్యూల్ట్ ప్రకారం స్థానిక ఎన్నికలు జరుగుతాయా ! వాయిదా పడతాయా? అనే సందేహం ప్రజల్లో నెలకొంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చట్టం ప్రకారమే ముందుకెళ్లాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రేవంత్ రెడ్డి సర్కార్ సెప్టెంబర్ 6న జీవో నెం.9ని జారీ చేసింది. సామాజిక రాజకీయ అంశాల్లో బీసీలకు ప్రయోజనం కలిగేలా ఈ రిజర్వేషన్లు ఉపయోగపడతాయని జీవోలో పేర్కొంది. నోటిఫికేషన్‌కు ముందే పిటిషన్లు వచ్చినందున అక్టోబర్ 8న విచారిస్తామని పిటిషనర్లకు కోర్టు హామీ ఇచ్చింది. ప్రభుత్వానికి ఉత్తర్వులు జారీ చేస్తామని తెలిపింది. ఇంతలోనే రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 29న ఎన్నికల నగారా మోగించింది. మొదటి విడత అక్టోబర్ 9వ తేదీ నుంచి 11వ తేదీ వరకు, రెండో విడత అక్టోబర్ 13 నుండి నవంబర్ 11 వరకు నిర్వహిస్తామని, గ్రామ పచాయతీ ఎన్నికలు అక్టోబర్ 17 నుంచి ప్రారంభించి నవంబర్ 8 వరకు మూడు దశల్లో నిర్వహిస్తామని వెల్లడించింది. కోర్టు విచారణ మరుసటి రోజు నుంచి స్థానిక ఎన్నికల ప్రక్రియ ప్రారంభమవుతుండడంతో స్థానిక ఎన్నికలు ముందుకా, వెనక్కా? అనే అనుమానం బలపడుతోంది. స్థానిక ఎన్నికలపై కోర్టు నిర్ణయమే ప్రధానమని పలువురు భావిస్తున్నారు. బీసీ రిజర్వేషన్ జీవోను 9వ షెడ్యూల్లో చేర్చిస్తేనే ఈ జీఓకు చట్టబద్ధత వస్తుంది. ఈ జీవో ఆధారంగా రిజర్వేషన్లు అమలు అయ్యేలా ఉంటే అసెంబ్లీలో తీర్మానం ఎందుకు? బిల్లును గవర్నర్, రాష్ట్రపతికి పంపాల్సిన అవసరమేంటి? అనే ప్రశ్నలు న్యాయాన్నిపుణుల, మేథావుల మెదడును తోలుస్తున్నాయి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243డి(6) ప్రకారం పంచాయతీ చైర్మెన్‌ల ఖాళీల్లో, ఆర్టికల్ 243టీ(6) ప్రకారం మున్సిపాలిటీల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. కానీ మహారాష్ట్రలో ఈ తరహా జీవో తెచ్చి ఎన్నికలు నిర్వహిస్తే సుప్రీంకోర్టు కొట్టేసిన సంగతి విధితమే. మన దగ్గర ఈ పరిస్థితి వచ్చే అవకాశం లేకపోలేదని పలువురు భావిస్తున్నారు. కోర్టు సైతం బీసీ రిజర్వేషన్ బిల్లును తప్పు పట్టింది. స్థానిక ఎన్నికలు హడావుడిగా నిర్వహించాల్సిన అవసరమేముందని మరో రెండు మూడు నెలలు వాయిదా వేస్తే తప్పేంటని రాష్ట్ర హైకోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించిన సంగతి పాఠకులకు తెలిసిందే. రెండేళ్ల కాలంగా నెలకొన్న సందిగ్ధత ఒక్కసారిగా తొలగిపోయిందనీ భావించిన ప్రజలకు కోర్టు జోక్యం వల్ల స్థానిక ఎన్నికలు మరికొంత ఆలస్యం అయ్యే అవకాశం కనిపిస్తుంది అంటున్నారు.

# పెళ్లి ఇక్కడ తాళి అక్కడ!

## ఇది సినిమా టైటిల్‌లా ఆచారం



**టీ మీడియా,అక్టోబర్ 4,విజయనగరం:**

జిల్లా శృంగవరపుకోట పట్టణంలో ఆర్యవైశ్యుల వివాహాల్లో ఈ ప్రత్యేకమైన సంప్రదాయం ఇప్పటికీ కొనసాగుతోంది. వధూవరుల వివాహ వేడుకలు పట్టణంలో జరిగిపోతున్నా, ముహూర్తం సమయానికి మాత్రం పొలిమేర దాటి వెళ్లి తాళి కట్టించడం తప్పనిసరి. ఎరుకమ్మ పేరంటాలమ్మ శాపం కారణమా?: ఈ ఆచారం వెనుక ఒక విశ్వాసం ఉంది. స్థానికుల ప్రకారం పట్టణంలోని గ్రామ దేవత 'ఎరుకమ్మ పేరంటాలు' శాపం వల్లే ఈ ఆచారం పుట్టుకొచ్చింది. అందువల్లే వివాహానికి వచ్చిన ప్రతి కుటుంబం వధూవరులను పట్టణ సరిహద్దు దాటి తీసుకెళ్లి, అక్కడే మంగళసూత్రం కట్టించి మళ్లీ తిరిగి ఊరికి తీసుకురావడం ఒక ఆచారంగా మారింది.

### పెళ్లి వేడుక ఊర్లోనే కానీ తాళి బయట

ఆర్యవైశ్య కుటుంబాలు వివాహానికి సంబంధించిన అన్ని కార్యక్రమాలను ఊర్లోనే నిర్వహిస్తారు. పెళ్లికూతురి ఇంట్లో పాటలు, కల్యాణమండపంలో వధూవరుల కూర్చోబెట్టడం, భోజనాలు అన్నీ ఊర్లోనే జరుగుతాయి. కానీ ముహూర్తం రాగానే వధూవరులను పొలిమేర దాటి తీసుకెళ్లి అక్కడ తాళి కడతారు. తాళి కట్టిన వెంటనే మళ్లీ వధూవరులను ఊర్లోకి తీసుకొచ్చి మిగతా వివాహ తంతు పూర్తి చేస్తారు. ఈ ఆచారాన్ని పట్టణ ప్రజలు ఎంతో భక్తిశ్రద్ధలతో పాటిస్తున్నారు.

**కాలంతో పాటు మార్పులు:** గతంలో వందశాతం పెళ్లిళ్లు ఈ ఆచారాన్ని పాటించేవి. కానీ ఇటీవల కాలంలో కొందరు ఊరవతలే మొత్తం పెళ్లిని జరిపించుకోవడం మొదలుపెట్టారు. ఈ క్రమంలో శృంగవరపుకోట పట్టణానికి 5 కి.మీ. దూరంలోని ధర్మవరం గ్రామంలో 'వాసవీ కల్యాణ మండపం' కూడా నిర్మించారు. ఒక వ్యాపారి చెబుతూ "నా కుమార్తె పెళ్లి అన్ని పనులు ఇంటి వద్దే చేశాం. కానీ తాళి మాత్రం శంబలనగరి ఆశ్రమంలో కట్టించాం. ఆచారాన్ని విడిచిపెట్టకూడదనే ఉద్దేశంతో అలా చేశాం" అని పేర్కొన్నారు.

### సంప్రదాయం వెనుక సామాజికత

ఈ ప్రత్యేక ఆచారం కేవలం భయంతో పాటిస్తున్నారని కాదు. ఇందులో సమాజ బంధం, పాత విశ్వాసాలకు గౌరవం కూడా ఉన్నాయి. పట్టణ ప్రజలు దీన్ని ఒక సామూహిక పద్ధతిగా చూసి తరతరాలుగా కొనసాగిస్తున్నారు. అంతేకాదు, ఈ ఆచారం వలన వివాహానికి వచ్చేవారిలో ఒక ప్రత్యేకత, ఆసక్తి కూడా ఉంటుంది. "పెళ్లి ఇక్కడ తాళి అక్కడ?" అనే మాట స్థానికుల మధ్య ఒక గర్వకారణంగానే వినిపిస్తోంది.సంప్రదాయం కొనసాగాలా? మారాలా?: ఇలాంటి ఆచారాలు భవిష్యత్తులో కొనసాగాలా లేక సమాజ అవసరాల దృష్ట్యా మారాలా అనే చర్చలు కొన్నిసార్లు జరుగుతుంటాయి. కానీ శృంగవరపుకోట ఆర్యవైశ్యుల దృష్టిలో ఇది కేవలం ఒక నియమం కాదు వారి సంస్కృతిలో భాగం. భవిష్యత్తులో ఈ ఆచారం ఎలా మారుతుందో కాలమే నిర్ణయించాలి. కానీ ఇప్పటివరకు ఇది పట్టణ ప్రత్యేకతగా నిలిచి, ప్రజల మనసుల్లో ఆచారానికి గౌరవం తగ్గలేదనేది నిజం.

# ఉన్నత లక్ష్యాలతో ముందుకెళ్లాలి

## -సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్..




**టీ మీడియా, అక్టోబర్ 4, గద్వాల :**సమాజంలో ఆర్థికంగా, గౌరవప్రదంగా ఎదిగేందుకు అమ్మాయిలు ఉన్నత లక్ష్యాలతో ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ అన్నారు. సెర్ప్, యూనిసెఫ్ ఆధ్వర్యంలో శనివారం గద్వాల వజ్రా అభినందన్ బ్యాంకెట్ హాల్లో స్నేహ(సేఫ్టీ, న్యూట్రిషన్, ఎంపవర్మెంట్ అండ్ హెల్త్ ఫర్ అడల్సేంట్ గర్ల్స్) సంఘాల కిషోర్ బాలికలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ నుంచి సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. విద్యాపరంగా, ఆర్థికంగా వెనకబడ్డ జోగులాంబ గద్వాల జిల్లాలో స్నేహ సంఘాలు బాలికల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తాయని అన్నారు. బాల్య వివాహల నిర్మూలనకు ఇప్పటికే ఎంవిఎఫ్ ఫౌండేషన్ కృషి చేస్తుండగా ప్రస్తుతం యూనిసెఫ్ సహకారంతో కిషోర్ బాలికల సాధికారతకు ముందుకెళ్లడం జరుగుతుందన్నారు.చదువు మానేసిన బాలికలు తిరిగి విద్యను అభ్యసించేందుకు ఓపెన్ టెన్త్, ఇంటర్ చదివేలా ప్రోత్సహించాలన్నారు. బాలికల సమస్యలు గుర్తించడంలో ఆయా గ్రామాల్లోని స్వయం సహాయక సంఘాల సభ్యులు తోడ్పాటు అందించాలన్నారు. స్నేహ సంఘాలు మన రాష్ట్రానికే కాక యావత్ దేశానికి రోల్ మోడల్ గా నిలవాలని ఆకాంక్షించారు. అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) నర్సింగరావు మాట్లాడుతూ స్నేహ సంఘాల సభ్యులు తమకు ఏ సమస్య ఉన్న సంబంధిత అధికారుల దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తారన్నారు. స్నేహ సంఘాల ద్వారా ఆధార్ కార్డులు, జనన ధ్రువీకరణ పత్రాలు లేనివారికి ఇప్పించడమే కాక బ్యాంకు ఖాతాలు సైతం ఓపెన్ చేయించడం జరుగుతుందన్నారు.జిల్లాలో 8,000 మందికి పైగా బాలికలు సంఘాల్లో ఉన్నారని, ఇంకా సుమారు 15 వేల మంది బాలికలు సంఘాల్లో చేరాల్సి ఉందని తెలిపారు. చదువుతో పాటు ఆరోగ్యంపై దృష్టి సాధించినప్పుడే అనుకున్న లక్ష్యాలు నెరవేర్చుకునేందుకు అవకాశం ఉందన్నారు. అనంతరం జిల్లా నలుమూలల నుంచి వచ్చిన పలువురు బాలికలు వివిధ అంశాలపై ఆటపాటలు, నాటికలతో అలరించారు. సమావేశంలో యూనిసెఫ్ ప్రతినిధులు మురలీకృష్ణ, మేరీ జోన్స్, ఇన్చార్జి డిఇఓ విజయలక్ష్మి, డిఆర్డిఏ ఏపీడి శ్రీనివాస్, డిప్యూటీ డిఎంహెచ్వో సంధ్య కిరణ్మయి, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు ప్రభావతి, డిఆర్డిఏ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.